

# సూర్య

దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 30 సెప్టెంబర్ 2025 పేజీలు 8


# స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ ఫైవ్ మెన్ కమిటీలు

- జడ్చర్ల నియోజకవర్గ, మండల స్థాయిల్లో కమిటీల ఏర్పాటు
- కమిటీలు బలమైన అభ్యర్థులను సూచించాలి
- అక్టోబర్ 5 లోపుగా మండల కమిటీలు నివేదిక రావాలి
- అక్టోబర్ 7 లోపుగా నియోజకవర్గ కమిటీ నివేదిక ఇవ్వాలి
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి



**జడ్చర్ల.రూరల్ సూర్య న్యూస్:** స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం ఖరారైన రిజర్వేషన్లను దృష్టిలో ఉంచుకొని ఆయా స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కోసం ఐదు మంది సభ్యులతో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి ఎన్నికల సలహా (అడ్వైజరీ) కమిటీలను నియమించడం జరిగిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కమిటీల వివరాలను ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గ స్థాయి సలహా కమిటీ లో సభ్యులుగా అశోక్ యాదవ్, బుక్కా వెంకటేశం,నిత్యానందం, సర్ఫరాజ్, చౌటు యాదయ్య ను ఎంపిక చేసామని చెప్పారు. జడ్చర్ల రూరల్ మండల సలహా కమిటీ లో సభ్యులుగా బూర్ల వెంకటయ్య, గంగాపురం జనార్ధన్ రెడ్డి, రాజు గౌడ్ , లింగంపేట్ తిరుమల్ రెడ్డి, కొండేడ్ రవి ని ఎంపిక చేసామని తెలిపారు. మిడ్జిల్ మండల సలహా కమిటీలో షభ్యులుగా అల్వాల్ రెడ్డి, సాయిలు, వెంకటయ్య, మల్లికార్జున్ రెడ్డి, గౌస్, ఊర్కొండ మండల సలహా కమిటీ సభ్యులుగా వెంకటయ్య గౌడ్,తిరుపతి రెడ్డి, అయ్యూబ్ పాషా, మనోహర్ రెడ్డి, రమేష్ నాయక్ ను ఎంపిక చేసామన్నారు. నవాబుపేట మండల సలహా కమిటీ సభ్యులుగా రామచంద్రయ్య, కారుకొండ భూపాల్ రెడ్డి, కూచూరు సురేష్, తులసీరామ్ నాయక్, రేకులచౌడాపూర్ శర్మ, రాజాపూర్ మండల సలహా కమిటీ సభ్యులుగా ఖానాపూర్ శేఖర్ గౌడ్, శీను నాయక్, కల్లేపల్లి శ్రీశైలం, చొక్కంపేట లక్ష్మయ్య, రమేష్ రెడ్డి, బాలానగర్ మండల సలహా కమిటీ సభ్యులుగా శంకర్ నాయక్, ఆదిత్యారెడ్డి, దత్తు, గుండేడ్ నర్సింహారెడ్డి, నందీశ్వర్లను ఎంపిక చేసినట్లు అనిరుధ్ రెడ్డి వివరించారు. మండల స్థాయి సలహా కమిటీలలోని సభ్యులు తమ పరిధిలోని గ్రామ కాంగ్రెస్ కమిటీలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో చర్చించి ఇందిరమ్మ కమిటీల సభ్యులతో సమన్వయం చేసుకొని, వారి సంతకాలు తీసుకొని, రిజర్వేషన్ల ప్రకారంగా ఆయా స్థానాలలో ఒక్కొక్క స్థానానికి ఇద్దరు అభ్యర్థులకు తగ్గకుండా బలమైన అభ్యర్థుల పేర్లను సూచించాలని ఎమ్మెల్యే కోరారు. ఆయా స్థానాలకు తాము సూచించిన అభ్యర్థుల పేర్లతో కూడిన నివేదికను మండల సలహా కమిటీలు నియోజకవర్గ సలహా కమిటీలకు అందించాలని చెప్పారు. నియోజకవర్గ సలహా కమిటీ మండలాల నుంచి తమకు అందిన నివేదికలపై అందరితో చర్చించి అవసరమైతే ఆయా మండలాలను సందర్శించి, మండల సలహా కమిటీలు ఇచ్చిన నివేదికలను సరిచూసుకొని నియోజకవర్గ స్థాయి నివేదికను తయారు చేయాలని అనిరుధ్ రెడ్డి సూచించారు. నివేదికను ఎమ్మెల్యే గా తనతో పాటుగా డీసీసీ, పీసీసీలకు సమర్పించాలని వివరించారు. మండలస్థాయి సలహా కమిటీల నివేదికలు నియోజకవర్గ కమిటీకి అక్టోబర్ 5వ తేదీ లోపుగా సమర్పించాలని, అలాగే నియోజకవర్గ స్థాయి సలహా కమిటీ తన నివేదికను అక్టోబర్ 7వ తేదీ లోపుగా సమర్పించాలని కోరారు. ఈ గడువు ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించబడదని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు.

# స్థానిక సమరానికి సై

- అక్టోబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు
- ఎట్టకేలకు నోటిఫికేషన్ విడుదల
- రిజర్వేషన్ల ఖరారుతో తారుమారు అయిన నేతల భవిత

**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు ఎట్టకేలకు నోటిషికేషన్ విడుదల అవ్వడంతో రాజకీయ పక్షాలు స్థానిక సమరానికి సై అంటున్నాయి. అక్టోబర్‌లో, నవంబర్‌లో యంపిపి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయి అని షెడ్యుల్డు విడుదల కావడంతో అన్ని రాజకీయ పక్షాలు స్థానిక సమరానికి సిద్దమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడంతో బిసి నేతలు ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరిక్షించుకునేందుకు సంసిద్దులౌతున్నారు. యంపిపి, జడ్పిటిసి, సర్పంచ్ స్థానాలకు పోటీపడే అభ్యర్థులు బిసి రిజర్వేషన్ ఖరారు కావడంతో వారి భవిష్యత్తు తారుమారు కానుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 5 జిల్లా ప్రజా పరిషత్‌లు ఉన్నాయి. వీటికి చైర్మన్లు, వైస్ చైర్మన్లు ఎన్నుకోవలసి ఉంది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జిల్లా పరిషత్‌లకు చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు బిసి మహిళలకు అవకాశం కలిగింది. మిగిలి రెండు చోట్ల నారాయణపేట జనరల్ మహిళ, జోగులాంబ గద్వాల జిల్లాకు ఎస్సీ జనరల్ స్థానాలను కెటాయిస్తు రిజర్వేషన్లు ప్రకటించారు. 5 జడ్పిచైర్మన్ పదవులలో 3 చోట్ల బిసి మహిళలకు అవకాశం రావడంతో బిసి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ 3 చోట్ల మహిళలే జడ్పి చైర్మన్ కాబోతుండడంతో వనపర్తి జిల్లాలో కూడా బిసి మహిళకే ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. దీంతో 5 జడ్పి పీఠాలలో 4 స్థానాల్లో మహిళలు జడ్పి చైర్మన్‌లుగా పోటీచేయనున్నారు. ఎన్నికల కమీషన్ ప్రకటించిన మాదిరిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జడ్పిటిసి, యంపిపి స్థానాలకు రిజర్వేషన్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 16 మండలాల్లో 3 చోట్ల జనరల్ స్థానాలకు జడ్పిటిసి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మిగితా చోట్ల కులాల వారిగా రిజర్వేషన్లు ప్రకటించారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో 20 జడ్పిటిసి స్థానాలు ఉండగా 2 చోట్ల జనరల్, మిగితా చోట్ల కులాల వారిగా రిజర్వేషన్లు ప్రకటించారు. నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలో కూడా జడ్పిటిసి స్థానాలను రిజర్వ్ చేశారు. యంపిపి స్థానాల విషయానికి వస్తే మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 16 ఎంపిపిలు ఉండగా వీటిలో 2 జనరల్ స్థానాలకు కెటాయించారు. మిగిత చోట్ల రిజర్వేషన్లను బట్టి ఎన్నికలు జరుగనున్నాయి. నాగర్‌కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. కాగా బిసిలకు 42 శాతం ప్రకారం స్థానాలు కెటాయించారు. గ్రామ పంచాయితలకు సైతం రిజర్వేన్లు ప్రకటించడంతో సర్పంచ్ పదవులకు సైతం అనేక మంది పోటీ పడుతున్నారు.

# అమల్లోకి ఎన్నికల కోడ్

## - కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో నారాయణపేట జిల్లాలో తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావలి అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమబ్వారం ప్రజావాణి సమావేశ మందిరమంలో జిల్లా అధికారులతో సమావే శం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వ హించేందుకు సోమవారం షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని అందువల్ల తక్షణమే కోడ్ అమల్లోకి వచ్చినట్లు ప్రకటించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి కొత్త ప్రాజెక్టులు, కొత్త మంజూరులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరపడానికి వీలు లేదని తెలిపారు. అధికారులు నాల్గవ తరగతి ఉద్యోగుల నుండి జిల్లా కలెక్టర్ వరకు పొరుగుసేవల సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ పరిధిలో మాత్రమే పనిచేస్తారని, ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ నాయకులతో కలిసి పాల్గొనడం, పార్టీ ర్యాలీలో పాల్గొనడం, మరే ఇతర రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కిందికి వస్తుందని, అలాంటి సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కోడ్ అమల్లో వచ్చిన ప్రాంతాల్లో వెంటనే రాజకీయ ప్రచారాలు, పోస్టర్లు, ఫ్లెక్సీ లు, గోడ రాతలు తొలగించాలని ఆదేశించారు. ఈ రోజు నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని తెలియజేశారుఅదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ శ్రీను, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
30 సెప్టెంబర్ 2025

## తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, సూర్య న్యూస్:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున సంబంధిత గ్రామీణ స్థానిక సంస్థల పరిధిలో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చా తప్పకుండా పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు . ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు పక్కగా పని చేయాలని అన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులతో ఎలాంటి సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, సమీక్షలు నిర్వహించకూడదని, వారితో సమావేశాలలో పాల్గొనకూడదని చెప్పారు. ఇది వరకే ప్రారంభించిన ప్రభుత్వ పథకాలు, అమలవుతున్న పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి ముఖ్యమైన తాగునీరు, వైద్యం వంటి అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు. గ్రామపంచాయతీ ఎన్నికలు, ఎంపిటిసి ,జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరూ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన ,ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హోయార్డింగులు, కటౌట్లు ,పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు. మూడు దశల గ్రామ పంచాయతీ ఎన్నికలు,రెండు దశలలో జరిగే ఎం .పి. టి .సి.,జడ్.పి.టి.సి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, తెలిపారు. వర్షాల కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.శిథిల, పాత భవనాల్లో ఉన్న వాణిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు.పొంగి పొర్లుతున్న కాజ్ వే ల ట్రాఫిక్ వెళ్లకుండా వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి.సి. ఈ.ఓ వెంకట రెడ్డి,ఆర్.డి.ఓ నవీన్,డి.పి.ఓ పార్థ సారథి తదితరులు ఉన్నారు.

## సరస్వతి రూపంలో అమ్మవారి దర్శనం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రం దూల్ పేట అంబా భవానీ మందిరంలో శ్రీ రాముని రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ సందర్భ గా భక్తులు భజన కార్యక్రమాలు నిర్వ హించారు.

## ప్రజా పాలన లో లబ్ధిదారులకు చేరేలా పథకాలు ఎస్ సురమోహన్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం ఇబ్రహీంపట్నం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ లబ్ధి పొందిన లబ్బిదాలతో చేయించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ లబ్ధిదారులందరికీ పథకాలు అందించడమే ప్రజాపాలన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ కవిత. మండల అధ్యక్షులు.గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతీ మాత అలంకరణ రూపంలో భవాని మాత



**కొత్తకోట రూరల్ సూర్య:** దేవి శరన్నవరాత్రుల లొ భాగంగ 8వ రోజు శ్రీ సరస్వతి మాత అలంకరణ రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన భవాని మాత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో శ్రీ సరస్వతి మాత గా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. కొత్తకోట అంబా భవానిమాత ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు తదనానంతరం ఆలయ నిర్వాహకులు పొగాకు మహేష్ ,ప్రసాద్, అనిల్, భక్తులకు భోజనాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాకు బస్ స్టాప్ కావాలి.




**మహబూబ్ నగర్,సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలోని 11వ వార్డు పాత పాలమూర్ హరిజన వాడలో బస్టాప్ కావాలంటూ సోమవారం నాడు ధర్నాకు దిగారు. స్థానిక ప్రజలు నాయకులు మీడియాతో మాట్లాడుతూ...గత కొన్ని రోజులుగా బస్టాప్ కావాలని స్థానిక ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వెంటనే బస్టాప్ మంజూరు చేయడం కూడా జరిగింది. కొన్ని రోజులుగా కొందరు నాయకులు హీరో షోరూం కు అడ్డమైతదని బస్ స్టాప్ నిలుపుదల చేశారు అనంతరం వార్డు ముఖ్య నాయకులు వార్డు ప్రజలు అందరు కలిసి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ని ముడా చైర్మన్ ని కలిసి వినతి పత్రం ఇచ్చి సమస్య గురించి చెప్పడం జరిగింది. కానీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా షోరూం అధినేతకే బాడ నాయకులు సపోర్ట్ చేస్తున్నట్టు వార్డు ముఖ్య నాయకులకు ప్రజలకు తెలిసింది. మేము మాట్లాడతాము అని ముడా చైర్మన్ చెప్పారు కానీ ఇప్పటివరకు రెండు నెలలుగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. వెంటనే మాకు బస్టాండ్ కావాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రాజోలిలోమెగా హెల్త్ క్యాంప్

**రాజోలి సూర్య న్యూస్:** స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రేపు(మంగళవారం )ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాజోలిలో మెగా హెల్త్ క్యాంపు మహిళలకు, గర్భవతులకు, యువతులకు, బాలికలకు నిర్వహిస్తారు .ఇందులో గుండె వ్యాధులు ,షుగర్, చర్మవ్యాధులు, చెవి ముక్కు గొంతు, సంబంధ మరియు దంత, రక్తహీనత, స్త్రీ వ్యాధి మరియు క్యాన్సరు, ఎముకలు, మానసిక వ్యాధి లకు చికిత్స చేయబడును. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారు. కాబట్టి అందరూ మహిళలు, గర్భిణీ స్త్రీలు, యువతులు ,బాలికలు ఈ క్యాంపుకు హాజరై ఆరోగ్య సమస్యలు నివారించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ మధుబాబు గారు తెలియజేసినారు.

## దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అలంపూర్ దేవాలయానికి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి

### - అలంపూర్ ఆలయం కు 4 పర్యయాలు వచ్చిన , కనీసం 4 రూపాయలు కూడా ఇవ్వలేదు

**- బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి**



**ఐజ సూర్య న్యూస్ :** సోమవారం ప్రెస్ నోట్ ద్వారా మాజీ జిల్లా అధ్యక్షుడు.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అలంపూర్ ఆలయం కు 4 పర్యయాలు వచ్చి కనీసం 4 రూపాయలు కూడా ఇవ్వలేదు, అలంపూర్ లో నిత్యఅన్నదానం ఒకపూటకే పరిమితంఐనది, కనీసం భక్తులకు టాయిలెట్స్, సరైన బస్సుసదుపాయం,రోడ్డులు,ఎలాంటి మౌలికసదుపాయాలు లేవు కాని మీరు ఇన్ని సార్లు వచ్చారు ఏమైనా పట్టించుకున్నారా అని ఏద్దేవ చేశారు. అదే విదంగా కేద్రం ప్రభుత్వం ప్రసాద్ స్కీం నుండి 70 కోట్లు కేటాయిస్తే గత ప్రభుత్వం సరైన వసతులు చూపించక 22 కోట్ల కు పరిమితం చేశారు. మీ ప్రభుత్వం ప్రసాద్ స్కీంనుండి నిర్మాణం చేసిన భవనం కు కనీసం రోడ్ కూడా వేయక మౌలిక సదుపాయాలు చూపకు అసలు భవనం ఉన్నది కూడా భక్తులకు తెలియడం లేదు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమ్మక్క సారక్క గుడికి ఎంతైనా ఇస్తాను అన్నారు, సంతోషం కాని మీరు ఉమ్మడిజిల్లా వాసులు కాని జోగులాంబ అమ్మవారు గుడికి మాత్రం ఒక్కరూపాయి నిధులు ఇవ్వకపోవడం శోచనీయం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు ఉమ్మడిజిల్లా వాసి కాని బుతుకమ్మ ఉత్సవాలు కాని, ఎలాంటి కార్యక్రమాలు ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం తరుపున చేయకపోవడం శోచనీయం కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తప్పకుండా అధికార పార్టీ కి ప్రజలు బుద్ధిచెబుతారు అని అన్నారు ఈ కార్యక్రమం అయిజ పట్టణ %఑% మండలం అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, గోపాలకృష్ణ, ఉప అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, ఖుషి తదితరులు పాలుగోన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పోలీసుల ప్రథమ కర్తవ్యం

### -ఎస్పీ జానకి



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే పోలీసుల ప్రథమ కర్తవ్యం అని ఎస్పీ.డీ. జానకి తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పౌరులను కలిసి ఆయా సమస్యలపై మొత్తం 14 వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి పిర్యాదుదారుని సమస్యను తెలుసు కుని సంబంధిత అధికారులతోమాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రతి సమస్యకు తక్షణ చర్యలు తీసుకుంటామని, త్వరితగతిన న్యాయం జరగేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, పారదర్శకతతో సేవలు అందించడం పోలీసు విభాగం ప్రధాన ధ్యేయమని తెలిపారు.

## భూముల పరిహారం ఇవ్వండి

### -డివిటి పల్లి రైతుల వినతి



**పాలమూరు సూర్య న్యూస్ :** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మెడికల్ కళాశాల భవనం సముదాయాల నిర్మాణం కోసం తీసుకున్న భూములకు తగిన నష్ట పరిహారం ఇవ్వాలని డివిటి పల్లి గ్రామ రైతులు సోమవారం అర్బన్ తహశీల్దార్ కు వినతి పత్రం అంద జేశారు. దివిటిపల్లి గ్రామ శివారులో సర్వే నెం.372, 417, 423, 425 లోని స్వంత పట్టా భూములను గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం తమను నమ్మించి, బెదిరించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల,ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన సముదాయాలు, ఐఐఐటి కళాశాలల కోసం ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వకుండానే తీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, ఉన్నత న్యాయస్థానము విచారణ భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారము ఇవ్వాలని తుదితీర్పు వెలువరించినా అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి తగిన న్యాయం చెయాలనీ కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో దివిటిపల్లి గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు జే. చంద్రశేఖర్, జంగయ్య, పి ఆంజనేయులు, కృష్ణయ్య, యశోద, జంగమ్మ, నరేష్, బాలకృష్ణ, పడల్ చెన్నయ్య, సంజన, ఆంజనేయులు, శేఖర్, రవి పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలలో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి

### - వి.హ.పో.స.జిల్లా అధ్యక్షులు జయపాల్ రెడ్డి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు జయపాల్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. వికలాంగులను కేవలం పింఛన్ కే పరిమితం చేస్తూ,దేనికి పనికిరాని వారిగా గుర్తిస్తున్నారని, వికలాంగులను కేవలం ఓటుకి మాత్రమే వాడుకుంటున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య,అధికారంలోకి వచ్చి 22నెలలు గడిచిపోతున్న,వికలాంగులకు చేసింది ఏమీ లేదని,ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గ్రామపంచాయతీ,మున్సిపాలిటీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ అవకాశం కల్పించాలని ఆయన అన్నారు.

## సరస్వతిదేవిగా మైసమ్మ అమ్మవారు



**నవాబుపేట్ సూర్య న్యూస్ :** దేవీనవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని శ్రీశ్రీశ్రీ పర్వతాపూర్ మైసమ్మ అమ్మవారు సోమవారం సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో దుర్గహోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ హరలింగం,ఈవో నరసింహులు,ఆలయ కమిటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,వాసు యాదవ్, భూపాల్, కోట్ల రాజేష్, రవీందర్ రెడ్డి, నవాజ్ రెడ్డి, నారాయణరెడ్డి, మైనోద్దీన్, కట్ట వీరాంజనేయులు, చిన్న నరసింహులు, రాజు, శీను, బక్క బాలయ్య, పాశంగోపాల్, పాశంకృష్ణయ్య, పాశంనరేందర్, మురుగని మాధవులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు








**రాజోలి సూర్య న్యూస్:** పరమపూజనీయ డాక్టర్ కేశవరావ్ బలిరామ్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని 1925 లో విజయదశమి పర్వదినాన స్థాపించారు. సమరసతతో కూడిన సంఘటిత భారతదేశ నిర్మాణంలో నిమగ్నమైన సంఘం, రాబోయే విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభతరుణంలో ఏర్పాటుచేసిన విజయదశమి ఉత్సవానికి ముఖ్యఅతిథిగా శ్రీ కోటకొండ శ్రీనివాసులు గారు రిటైర్డ్ ఇంజనీర్(ఇరిగేషన్ డిపార్ట్మెంట్) బౌదిక్: నారాయణ గారు టీచర్ హాజరు అయ్యారు ఈ సందర్భంగా వక్తలు మాట్లడుతూ ఆర్ ఎస్ ఎస్ ఆవిర్భావం నుంచి నేటి వరకు చేసిన సేవలు గుర్తుచేశారు తరువాత విజయ దశమి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్ బంధుమిత్రులు విచ్చేసి విజయవంతంగా నిర్వహించారు.

## ఘనంగా మూలా నక్షత్ర దీపోత్సవం



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఆదిశిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం మూలా నక్షత్ర దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి, ఆధ్వర్యంలో అర్చకులు వాల్మీకి పూజారులు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని దీపాలను వెలిగించారు. దసరా పండుగ వరకు అఖండ దీపారాధన చేయడం వల్ల సుభిక్షంగా ఉండాలని కోరుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీరేంద్ర దాస్, రమేష్ మధుసూదనాచారి పట్వారి అరవింద రావు, రుక్మాంగద రావు నాగరాజు శర్మ రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన బిజ్వారం ఎస్సై సునీల్ కుమార్

**- సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ఐ నుండి మండల పరిషత్ అధికారిగా ఎంపీ ఓ దాకా...**



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం ఎస్సీ కాలానికి చెందిన బతుకన్న, రూతమ్మ దంపతుల రెండవ కుమారుడు ఎస్. సునీల్ కుమార్ నారాయణపేట జిల్లా ఫైర్ ఇంజన్ డిపార్ట్ మెంట్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెలువడించిన తెలంగాణ పబ్లిక్ కమిషన్ సర్వీస్ గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించి ఎం పి ఓ మండల అధికారిగా సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ.... ఎస్సై స్థాయి నుండి గ్రూప్ టు లో ఎంపీ ఓ ఉద్యోగం రావడం ఆనందంగా ఉందని అన్నారు. దీనికంతటికి కారణం కనిపించిన తల్లిదండ్రుల శ్రమ, విద్యాబుద్ధులు, విద్యా బోధన నేర్పిన ఉపాధ్యాయుల కృషిని నెరవేర్చే విధంగా ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులు కష్టపడి చదివినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## భారీగా వచ్చిన వర్షాలకు దెబ్బతిన్న అంతర్గత రోడ్లు



**రాజోలి సూర్య న్యూస్:** గడిచిన మూడు రోజుల నుండి భారీగా వచ్చిన వర్షాలకు కొత్త రాజోలి మరియు కొత్త తుమ్మలపల్లి లోకి వెళ్లే ప్రధాన రహదారి బురద మయంగా నడవలేని విధంగా తయారైనది దీనికి సంబంధించి రాజోలి గ్రామపంచాయతీ సెక్రెటరీ కృష్ణయ్య కి వివరించడంతో ఇక్కడికి వచ్చి పరిస్థితిని గమనించడం జరిగింది. ఈ దారిలో స్కూల్ పిల్లలు మరియు వృద్ధులు అలాగే టూ వీలర్స్ కానీ వెళ్ళడానికి వీలు లేనంత దుర్భరంగా ఏర్పడినది ఇట్టి దారిని తక్షణమే మరమ్మతులు చేయించవలసిందిగా పంచాయతీ సెక్రెటరీ ని కోరడం జరిగింది దానికి వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సంఘాల సంజీవరెడ్డి మరియు గ్రామస్తులు పి గజేంద్ర రెడ్డి జి శివరాం రెడ్డి పి కృష్ణారెడ్డి పి వెంకటేశ్వర రెడ్డి పవన్ కుమార్ మరియు భారీ ఎత్తున గ్రామస్తులు పాల్గొని గ్రామపంచాయతీ సెక్రెటరీ కి సమస్యలు తెలపడం జరిగింది.

## సొసైటీ అభివృద్ధికి రైతులు సహకరించాలి. సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** సింగల్ విండో సొసైటీ ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకొని సొసైటీ అభివృద్ధికి రైతులు సహకరించాలని సింగల్ విండో అధ్యక్షులు శేషంపల్లి తిమ్మారెడ్డి కోరారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో సింగల్ విండో కార్యాలయంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి మాట్లాడుతూ: సొసైటీ ద్వారా తీసుకున్న రుణాలను రెన్యువల్ చేసుకోవాలని ఆయన కోరారు. రుణాలు రెన్యువల్ చేసుకోవడం ద్వారా వడ్డీ తక్కువ పడుతుందని ఆయన తెలిపారు.దీర్ఘకాల రుణాలు తీసుకున్న వారు కూడా సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మండలంలో ఉన్న రైతులకు సింగల్ విండో కార్యాలయంలో 600 బస్తాలు యూరియా అందుబాటులో ఉంది. ఆగస్టు నెల నుంచి ఇప్పటివరకు 6900 యూరియా బస్తాలు రైతులకు పంపిణీ చేసాము, సొసైటీలో రైతులకు ఎల్టి లోన్స్ 3 లక్షల రూ, రుణాలు ఇస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు...నానో యూరియా గురించి మండల వ్యవసాయ శాఖ అధికారి కె. రాజశేఖర్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో యూరియాకు అధిక డిమాండ్ ఉంది. ఈ సమస్య పరిష్కారానికి నానో యూరియా వాడటం మంచిదని అన్నారు. పంటల ప్రాథమిక దశలో 75% వరకు రసాయన యూరియా వాడుకోవచ్చని, చివరి దశలో 25% వరకు నానో యూరియా వాడుకోవాలని అన్నారు. పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయి అన్న ఆలోచనలు రైతులు ఉన్నారు. అందుకే రసాయన యూరియానే కావాలని డిమాండ్ చేస్తున్నారు. పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా కూడా అంతేనని ఉన్నారు. పంటలకు పోషకాలు అందించడంలో రసాయన ఎరువులకు దీటుగా నానో ఎరువులు పనిచేస్తుందని ఏవో రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఓ కిరణ్, డైరెక్టర్లు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్లు రాక రేషన్ డీలర్ల అవస్థలు పట్టించుకోండి సారో అంటూ కలెక్టర్ కు వినతి



**ఐజ సూర్య న్యూస్ :** గద్వాల్ జిల్లాలోని రేషన్ షాప్ డీలర్లు సోమవారం కలెక్టర్ కార్యాలయం జోగులాంబ గద్వాల జిల్లా యందు ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు ఆరు నెలల సెంట్రల్ కమిషన్ రానందుకు నిరసన తెలియజేస్తూ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వినతిపత్రం యందు ఆరు నెలల కమిషన్ మరియు స్టేట్ కమిషన్ సెప్టెంబర్ కమిషన్ కూడా ఇవ్వాలని తెలియజేస్తూ గోదాముల దగ్గర వే బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రంలో ఈ కింది విషయాలను తెలియజేశారు, మన రాష్ట్రంలో 17,200 మంది పై చిలుకు రేషన్ డీలర్లు పనిచేస్తూ ఉన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో భారతదేశం మొత్తం మీద తెలంగాణ రాష్ట్ర డీలర్లు పారదర్శకంగా పనిచేస్తూ మన తెలంగాణ పంపిణీ వ్యవస్థను మొదటి స్థానంలో నిలిపారు. పంపిణీలో మొదటి స్థానంలో మన తెలంగాణ పంపిణి నిలిపి ప్రజల మన్నలను పొంది ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వస్తున్నా కానీ ప్రభుత్వం రేషన్ డీలర్ల సమస్యలను తీర్చడం లేదు. ముఖ్యంగా ఆరు నెలలుగా కమీషన్ రాక సమస్యలతో సతమతమవుతున్నారు. ఏప్రిల్ 2025 నుండి ఇప్పటివరకు 6 నెలల సెంట్రల్ కమిషన్ విడుదల కాలేదు. అలాగే సెప్టెంబర్ మాసపు స్టేట్ కమిషన్ కూడా విడుదల కాలేదు. దీనితో రేషన్ డీలర్లు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతూ అప్పులు చేసి రేషన్ షాపులు నడుపుతు, తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ప్రస్తుతం దసరా, దీపావళి పండుగల పూట కూడా డీలర్ల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితులు దాపురించాయి. కావున డీలర్ల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని డీలర్లకు రావాల్సిన మొత్తం కమిషన్ విడుదల చేయుట కొరకు గాను ప్రభుత్వానికి తెలియజేసి కమిషన్ విడుదల చేయించగలరు. అలాగే గౌరవ వేతనం కింద గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే ప్రతి రేషన్ డీలర్కు 5000 రూపాయలు గౌరవ వేతనం మరియు 300 రూపాయలు కమిషన్ ఇస్తామని పొందుపరిచింది. కావున ఈ విషయాన్ని కూడా ప్రభుత్వానికి తెలియజేసి గౌరవేత్తనం కమిషన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాలు కోరుతున్నామని వారు ఇచ్చిన వినతిపత్రంలో వారు తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు సమస్యల పరిష్కారం కొరకై వినతి పత్రం అందజేత.



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు బోయ రామకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపాలిటి కార్యాలయంలో వార్డు ఆఫీసర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది .మున్సిపాలిటీ వార్డల పర్యటనలో భాగంగా 9వ వార్డుకు వెళ్ళినప్పుడు మున్సిపాలిటీ పరిధిలోని రామచంద్రా నగర్ కాలనీలో 9వ వార్డులో సీసీ రోడ్లు సరిగ్గా లేక కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. సీసీ రోడ్లు లేక మురుగు కాలువలు లేక వర్షం నీరు రోడ్డు మీదనే నిలిచిపోతున్నాయి. కాలనీలో పశువులు తిరిగే చోట సీసీ రోడ్లు వేసి ప్రజలు తిరిగే చోట సీసీ రోడ్లు వేయలేదని వాపోతున్నారు. కనీసం బురద ఉన్న చోట మట్టిని వేయించాలని కోరుతున్నాము. బురద నీరు ఆగడం వలన చిన్నారులు , కాలనీ ప్రజలు నిత్యం డెంగీ మలేరియా వ్యాధులతో సతమతమవుతున్నారు. కాలనీలో ఉన్న పల్లె దావఖాన ముందు చాలా బురద నీరు పేరుకు పోయింది కనీసం మట్టి అయిన వేయించాలని కోరుతున్నాము. అలాగే వీధి లైట్లు సరిగ్గా లేక రాత్రి సమయాల్లో ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే రామచంద్రా నగర్ ఎస్సీ కాలనీలో ఉన్న మిషన్ భగీరథ నీళ్ళ పైపు లైన్ మార్చాలని రోజు త్రాగు నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. 3వ వార్డులో మిషన్ భగీరథ నీళ్ళ వీధి లైట్ల కొరత తీవ్రంగా ఉంది. 7వ వార్డ లో పెట్రోల్ బంక్ వెనక వర్షం పడి చెరువులా తయ్యారైంది దాని వలన విష సర్పాలు ఇళ్ళలోకి వస్తున్నాయి. మున్సిపాలిటీలో కోతుల బెడద కుక్కల బెడద చాలా తీవ్రంగా ఉంది.కమీషనర్ గారు స్పందించి పరిష్కారం చూపాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్ గౌడ్ , జిల్లా కార్యవర్గ సభ్యుడు బోయ వెంకటేశ్వర్లు , పట్టణ ప్రధాన కార్యదర్శి సంజన్న గౌడ్ , శేఖర్ ఆచారి , పరుశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఐజ మండలం లో మొదలైన స్థానిక ఎన్నికల హడావిడి

**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం**



**ఐజ సూర్య న్యూస్ :** ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఎ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు జయన్న అధ్యక్షతన సోమవారం ఐజ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆశావాహులతో కలసి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన నాయకులు. ఆయా గ్రామాల రిజర్వేషన్లు దృష్టిలో ఉంచుకొని ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలకు మరియు సర్పంచ్ స్థానాలకు కావలసిన నాయకులను గుర్తించి వారి వారి అభిప్రాయాలను సేకరించి కాంగ్రెస్ పెద్దలైన సంపత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమం చేపట్టిన జయన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అందిస్తున్నది కనుక ప్రతి ఒక్క కార్యకర్త ప్రజల దృష్టికి తీసుకెళ్లి ప్రజా పాలన ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరించి అన్ని స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే దిశగా ప్రయత్నం చేయాలని ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్ శ్రీధర్, గాల్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సులోచనమ్మ,నాయకులు దేవేంద్ర, ఠాగూర్ కృష్ణ, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతీకి సహస్ర విద్యానికేతన్ స్కూల్ వారి సన్మానం



**ఐజ సూర్య న్యూస్ :** జోగులంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు గ్రామ నివాసి అయిన జోష్న మొన్న వచ్చిన ప్రభుత్వ ఉద్యోగాల ఫలితాలలో మూడు ఉద్యోగాలను ఒకేసారి సాధించి అందరిని ఆశ్చర్యపరిచిన విషయం మనందరికీ తెలిసినదే, అయితే ఇట్టి విషయాన్ని గమనించిన సహస్ర విద్యానికేతన్ పాఠశాల వారు ఆమెకు తల్లిదండ్రులు లేకపోయినా పెళ్లయి పిల్లలు ఉన్న మహిళ అయినా ఏనాడూ కృంగిపోకుండా (ఒక్క ప్రభుత్వం ఉద్యోగమే సాధించడం గగనము అయిన ఈరోజుల్లో ) ఆమె కృషితో పట్టుదలతో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి గ్రామ పేరును నలుదిక్కుల వినిపించడమే కాక జిల్లాకే ఆదర్శంగా నిలిచిన జ్యోష్ణ ను సోమవారం రోజున సన్మానించారు. జ్యోత్స్న సాధించిన విషయం పట్ల మేమంతా ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామని ఆమె ఇంకా వృత్తి రీత్యా అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహస్ర విద్యానికేతన్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## గ్రూప్- 2 పోటీ పరీక్షలలో ప్రతిభ చాటిన వనపర్తి విద్యార్థికి సన్మానం చేసిన : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** వనపర్తి పట్టణంలోని 6వ వార్డుకు చెందిన సదుర్ల. బాలమణి రామస్వామి కుమారుడు సదుర్ల.నవీన్ ఇటీవల జరిగిన గ్రూప్2 పరీక్షలో 627వ ర్యాంక్ సాధించి ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో ఎ. ఎస్.ఓ గా ఉద్యోగాన్ని సాధించడంతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో నవీన్ ను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్, కంచ.రవి,రవిప్రకాష్ రెడ్డి మోహన్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త తండాను సపరేట్ గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు వినతి



**గోపాలపేట, సూర్య న్యూస్:** రేవల్లి మండలంలోని కేశంపేట పాత తండా నుండి కొత్త తండాను సెపరేట్ గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసినట్లు సేవాలాల్ జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ ప్రకటనలు తెలిపారు కొత్త తండాలో దాదాపు 500 జనాభా ఉన్నదని సపరేట్ గ్రామపంచాయతీ ఏర్పాటు చేస్తే అభివృద్ధి చెందుతుందని కొత్త తాండాను గోపాల్పేట మండల పరిధిలోకి మార్చాలని కోరారు అంతేకాక కొత్త తండాకు రేషన్ డీలర్ షిప్ కొత్తగా ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన కమిటీ సభ్యులు జగపతి నాయక్ గోవింద నాయక్ బద్రు నాయక్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కు స్వాగతం పలికిన గద్వాల ఎమ్మెల్యే



**గద్వాల సూర్య న్యూస్ :** సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా పర్యటన భాగంగా గద్వాల జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్లో హెలికాప్టర్ ద్వారా గద్వాల చేరుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్, మార్కెట్ చైర్మన్ ఆలయ కమిటీ చైర్మన్ మంత్రికి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంటనే జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి గా పూజలు అందుకున్న అంబా భవాని



**రాజోలి సూర్య న్యూస్ :** రాజోలి మండల కేంద్రము లో ఉన్న అంబా భవానీ దేవాలయంలో మూలనక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి దేవిగా పూజలు అందుకున్న అమ్మవారు ఈ సందర్భంగాచిన్నారులకు అక్షరఅభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి మంగళ హారతులు సమర్పించారు.

## వైభవంగా చండీ హెూమం



**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి మండలంలోని పచ్చర్ల గ్రామంలో దసరా నవరాత్రుల సందర్భంగా ఈరోజు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందుకొలువు తీరిన అమ్మ వారు సరస్వతి దేవిగా పూజా కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సంధర్భంగా గ్రామ ప్రజలసహకారంతో చండీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు గ్రామ పెద్దలు గ్రామ భక్తాదులు పాల్గొనడం జరిగినది.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం:

**- గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 12 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు**



**గద్వాల సూర్య న్యూస్ :** ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 12 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గద్వాల్ డీఎస్పీ వై. మొగిలయ్య, కూడా పాల్గొన్నారు.

# ప్రతిభాకు పేదరికం అడ్డుకాదు... బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు రాము నాయక్...

**- ఎంబిబిఎస్ లో సిటు సాధించిన విద్యార్థికి 25 వేల ఆర్థిక సహాయం అందజేత...**



**బాలానగర్, సూర్య న్యూస్:** బాలానగర్ మండలం జాలుగడ్డ తండా గ్రామపంచాయతీకి చెందిన కేతావత్ రతన్ నాయక్ అంజనమ్మ కుమారుడు సురేష్ నాయక్ ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షల్లో అద్భుతమైన ఫలితం సాధించాడు. కౌన్సిలింగ్లో ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమని, నిరుపేద కుటుంబాల్లో పుట్టి ప్రభుత్వ-పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థిని విద్యార్థులకు సురేష్ జీవితం ఒక ఆదర్శం కావాలని రాము నాయక్ పిలుపునిచ్చారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని, సురేష్ ను ఆదర్శంగా తీసుకుని ప్రతి యువత కష్టపడి ఉన్నత చదువులు చదివి తమ తల్లిదండ్రులకు, తండా వాసులకు, గ్రామ పంచాయతీకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని రాము నాయక్ కోరారు. జాలుగడ్డ తండా గ్రామ పంచాయతీ వద్ద సురేష్ నాయక్ కు జాలుగడ్డ తండా (సీతమ్మ తండా) కు చెందిన నేనావత్ రాము నాయక్ ఘనంగా సన్మానం చేసి విద్యాభ్యాసం ఖర్చుల నిమిత్తం 25000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రాము నాయక్ కు విద్యార్థి సురేష్ నాయక్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా వరకు చేనేత కార్మికుల ఋణ మాఫీ చేయాలి



**రాజోలి సూర్య న్యూస్:** రాష్ట్రంలోచేనేత పరిశ్రమ, చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు మధ్యాహ్నం తెలంగాణ చేనేత కార్మిక సంఘం తరపున నిరసన తెలుపుతూ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానకు వినతి పత్రం సమర్పించారు. చేనేత పరిశ్రమ, చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ వనం శాంతి కుమార్ గారి అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు శ్రీ చెరుపల్లి సీతా రాములు %జుఞ మీాజ% గారు మాట్లాడుతూ చేనేత పరిశ్రమ, చేనేత కార్మికుల సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. వీటిని పరిష్కరించాలని వివిధ సందర్భాలలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, చేనేత మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు గారికి, కమిషనర్ శ్రీమతి శైలజా రామయ్యర్ గారికి దృష్టికి తీసుకోని వచ్చాం చర్చలు జరిపాం. హామీలు ఇవ్వటం తప్ప ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. చేనేత సమస్యలు పరిష్కరించనందువలన చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి ఈ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి నేటి వరకు రక రకాల అవస్థలు పడి దాదాపు 60 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మీన మేషాలు లెక్కిస్తూ సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉన్నది.దానికి ప్రభుత్వమే భాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిక చేశారు. చేనేత కార్మికులకు ఋణ మాఫీ చేస్తామని సంవత్సరం దాటింది. చేనేత కార్మికుల ఋణ మాఫీ తిప్పి తిప్పి కొడితే 35 కోట్లు చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలు 40 కోట్ల లోపే, లక్షల కోట్ల బడ్జెట్ లో వంద కోట్లు ఋణ మాఫీ చేయడం ప్రభుత్వానికి చేత కావడం లేదు. చేనేత కార్మికుల ఋణ మాఫీ దసరా వరకు చేసి, చేనేత కార్మికుల కుటుంబాలు సుఖ సంతోషాలతో దసరా పండుగను జరుపుకునేటట్లు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత పరిశ్రమ పరిరక్షణ చేయాలంటే బడ్జెట్ లో 2000 కోట్లు కేటాయించక కేవలం 200 కోట్లు కేటాయిస్తే ఏ మూలకు సరి పోద్ది. మన్సురాబాద్ సహారా స్టేట్స్ గాంధీజీ విగ్రహం దగ్గర జరిగిన నిరసన కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు శ్రీ చెరుకు స్వామి, శ్రీ ముషం నరహరి, శ్రీ వర్కాల చంద్ర శేఖర్, చేనేత నాయకులు శ్రీ పెంటయ్య, శ్రీ శేఖరయ్య, శ్రీ ఏలే వెంకటేశ్వర్లు, శ్రీ గజం శ్రీశైలం, శ్రీ గంగుల వెంకటేషం, శ్రీ దుస్స కుమార్, కర్నాటి రాములు, శ్రీ గంజి పురుషోత్తం గారలు హాజరు అయినారు.

## డీఎస్పీగా నియామకం పొందిన గోర్ల సుమశ్రీ కి శు భాకాంక్షలతో అభినందన మరియు సన్మానం చేసిన: జాతీయ అధ్యక్షులు గద్వాల కృష్ణయ్య



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** డీఎస్పీగానియామకాన్నిపొందినగోర్ల సుమశ్రీ కి ఘనస్వాగతంఎం.ఈ.ఎఫ్. వనపర్తిజిల్లాకమిటీఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి డీఎస్పీ నియామక ఆర్డర్ పొందిన గోర్ల సుమశ్రీ ని సన్మానించేందుకు ఈ సభ ఘనంగా నిర్వహించబడింది.ఈ సభకు ఎం.ఈ.ఎఫ్. జిల్లా అధ్యక్షులు బొరెల్లి వెంకటయ్యఅధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎ.ఐ.ఎం.ఈ.ఎఫ్. జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ హాజరై,"సుమశ్రీ అచంచలమైన కృషి, పట్టుదల, కఠోర శ్రమతో పాటు తల్లిదండ్రులు (కృష్ణయ్య (కండక్టర్,) సంతోషమ్మ %-%ఎ.ఎన్.ఎం.) అందించిన సహకారంతో ఈ విజయాన్ని సాధించారు. ఆమె విజయం రాబోయే యువతకు మహెూన్నతమైన ప్రేరణగా నిలుస్తుంది." అని పేర్కొన్నారు. హాజరైన ప్రముఖులు: గోర్ల బాలరాం, గంధం గట్టయ్య, కేశపగ కేశవులు, చెన్నకేశవులు(ఎం.ఆర్.పి.ఎస్. జిల్లా అధ్యక్షులు), తగవుల శివిన్ కుమార్, శ్రీ గంధం బస్కర్, ఎస్. వెంకటస్వామి, డాక్టర్ రిషికేష్, బి. నరసింహ, జి. రాంబాబు, శుభోదయ, ఉషోదయ, కిరణ్మాయి, లీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు



**ఉప్పునుంతల, సూర్య న్యూస్ :** ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఈ పండుగలో మహిళల భాగస్వామ్యం ఎంతో విశిష్టమైనది" అని అన్నారు. మహిళా ఉద్యోగులు పలు రకాల పూలతో బతుకమ్మను అలంకరించి, ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆడపాడుతూ పండుగను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్వో మధు నాయక్, నర్సింగ్ ఆఫీసర్ ఉఫత్, సూపర్వైజర్ ప్రభావతి, ఫార్మసీ ఆఫీసర్ కుమారాచారి, ఎంఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్



**చారకొండ, సూర్య న్యూస్ :** ఆస్పత్రిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన విద్యను అందించాలని డిహెచ్ఎంఓ డాక్టర్ రవికుమార్ అన్నారు. సోమవారం చారకొండ మండల ప్రాథమిక వైద్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు, సిబ్బంది హాజరును,హాస్పిటల్లో మందుల వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా డిహెచ్ఎంఓ మాట్లాడుతూ ప్రజలకు హాస్పిటల్ లో అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని ,మందుల కొరత లేకుండా చూసుకోవాలని,అదేవిధంగా నెలవారి ప్రోగ్రాములు సక్రమంగా నిర్మించాలని అన్నారు.తనిఖీలో చారకొండ ప్రాథమిక వైద్యశాల అధికారి డాక్టర్ మంజు భార్గవి,మెడికల్ అధికారి డాక్టర్ సృజన,సిహెచ్ఓ బలరాం,హెచ్ ఓ ఎన్ డి విచారి,నర్సులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అవతారం లో అమ్మవారు



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామంలో దేవి నవరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజు సరస్వతి దేవి అవతారం లో భక్తులకు దర్శనం ఇచ్చారు.సరస్వతి అమ్మ వారిని భక్తితో పూజించడం ద్వారా జ్ఞానం, విద్య, కళలు, సంగీతం వంటి జ్ఞానాన్ని అమ్మ వారు ప్రసాదిస్తారు అని భక్తుల విశ్వాసం.విద్యార్థులకు చదువుల తల్లి సరస్వతి దేవి పూజ లో పెట్టిన పెన్నులను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో అనురాధ గోవింద్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.ఇట్టి కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, బస్వరాజ్, కైలాసపతి, శ్రీను, వెంకట్ రెడ్డి, పెద్దలు, మహిళలు, భక్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జేపల్లి లో మనస్థాపంతో వ్యక్తి మృతి



**చారకొండ: సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని జేపల్లి గ్రామానికి చెందిన వంకేశ్వరం వెంకటయ్య తండ్రి లక్ష్మయ్య వయస్సు 35, వ్యవసాయం, సంవత్సరం క్రితం భార్య అనారోగ్యం తోమృతి చెందింది. గ్రామస్తులు,కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సై శంషుద్దీన్ బృందం సంఘటన స్థలానికి చేరుకొని, తండ్రి లక్ష్మయ్య ఇచ్చిన సమాచారం ప్రకారం సంవత్సరం క్రితం కోడలు అలివేలు అనారోగ్యంతో మృతి చెందడంతో మా కుమారుడు వంకేశ్వరం వెంకటయ్య మనస్థాపానికి గుర్రై రాత్రి ఒంటరిగా ఉన్న సమయంలో ఉరి వేసుకొని చనిపోయాడని, ఎవరి ఒత్తిడి వల్ల కాదని పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది.పోలీసులు కేసు నమోదు చేసుకొని,పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చెట్టును ఢీకొన్న కారు ఇద్దరికి తీవ్ర గాయాలు. ఒకరి పరిస్థితి విషమం



**వంగూరు సూర్య న్యూస్ :** శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్తున్న కారు మండల పరిధిలోని వంగూరు గేటు సమీపంలోకి రాగానే కారు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దినేష్ (35)చింటూ (26) తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వీరిద్దరిని 108 సిబ్బంది పైలెట్ పాండురంగయ్య ఈఎంటి మల్లేష్ వెంటనే కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దినేష్ పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దేవాలయాలోనే మానసిక ప్రశాంతత

**- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్.**

**- ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.**



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** దేవాలయంలోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కందే రవి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఎనిమిదవ రోజు వాసవి మాత అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలు దంపతలచే కుంకుమార్చన, అమ్మవారికి వడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ పురపాలక సంఘం ఛైర్మన్ లు శ్రీశైలం, సత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా జైపాల్ యాదవ్, గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు దాన ధర్మాలు చెయ్యడం పుట్టుక తో నేర్చుకున్నారని, ప్రతి సంవత్సరం వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం చాలా గోప్ప విషయమన్నారు. జైపాల్ యాదవ్ వెంట గోవర్ధన్, విజయ్ గౌడ్, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ సతీమణి గీతా రెడ్డి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు వారి కుటుంబ సభ్యుల ద్వారా పంపించడం జరిగిందని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఆనంతరం పెద్ద మంగళహారతి భక్తులకు దాతల సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, దాచేపల్లి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబు తరుణ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి**

**- ఎన్ ఆర్ ఐలు చేస్తున్న సేవలు ఆదర్శం**



**తెలకపల్లి సూర్య న్యూస్ :** ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని పెంపొందించుకుని సాధ్యమైనంతవరకు తమ ప్రాంతాల వారికి సేవ చేయాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చేరుకున్న వారు మండల కేంద్రంలోని సి.ఎల్.ఆర్. విద్యా సంస్థలో దాత చీమర్ల జగదీశ్వర్ రెడ్డి- హేమలతల సౌజన్యంతో శంకర నేత్రాలయ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్న ఉచిత కంటి పొర చికిత్స శిబిరం ముగింపు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ఎన్ఆర్ఐలు అందిస్తున్న సేవలు ఆదర్శనీయమైనవని వాళ్లను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని అన్నారు. ఎంతోమంది ఎన్ ఆర్ ఐ లు విద్యాపరంగా, వైద్య పరంగా తాను పుట్టి పెరిగిన ప్రాంతాలకు సేవలందించడం గొప్ప విషయం అని అన్నారు. ఈ సందర్భంగా ఉచిత కంటి పొర దాత చీమర్ల జగదీశ్వర్ రెడ్డి హేమలత, సి ఎల్ ఆర్ కరస్పాండెంట్ వి. రాజమహేందర్ రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి రమేష్ రెడ్డిలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా దాతలు నిర్వాహకులు మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన ప్రాంత ప్రజలకు వైద్య సేవ అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ప్రతి ఒక్కరూ దాతలు అందిస్తున్న ఆరోగ్య వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు వరకు సుమారు 800మంది కంటి పరీక్షలు చేయించుకున్నట్లు వారు తెలిపారు. 100 మందికి ఆపరేషన్ లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్య ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి. రాజ మహేందర్ రెడ్డి,రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి చీమర్ల రమేష్ రెడ్డి, విద్యా సంస్థ డైరెక్టర్లు జిల్లెల్ల రాజేందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ ఎంపిటిసి లు, మాజీ సర్పంచులు, నేత్ర వైద్యులు, సిబ్బంది, నిర్వాహకులు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.




## నక్కల బండ రోడ్డును పరిశీలించిన

**- ఎమ్మెల్యే డాక్టర్ కుచ్ కుల రాజేష్ రెడ్డి**



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిలో సోమవారం నక్కల బండ రోడ్డును ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల రాజేష్ రెడ్డి పరిశీలించారు, నక్కల బండ రోడ్డు దుస్థితిని ఎమ్మెల్యే దృష్టికి రైతులు తీసుకొచ్చారు, స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రైతుల పొలాలకు వెళ్లే నక్కల బండ రోడ్డు అధ్వానం పరిస్థితిని పరిశీలించారు, రోడ్డు పటిష్టానికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు మామిళ్ళపల్లి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు బతికే స్వామి, వారణాసి శ్రీను, గుగ్గిళ్ళ ప్రకాష్, ఎల్ల స్వామి, శారద, అనిల్,బక్కయ్య, లక్ష్మణ్, శివ, రైతులు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి అవతారంలో దుర్గామాత అమ్మవారు



**లింగాల, సూర్య న్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన లింగాల మార్కెట్లో ప్రత్యేక మండపంలో కొలువుతీరిన దుర్గామాత సోమవారం చదువుల తల్లి సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ కోదండ రామస్వామి ఆలయ అర్చకులు దారూరి రామాచార్యులు, వేద పండితులు సుదర్శనాచార్యులు దేవి నవరాత్రుల విశిష్టతను భక్తులకు వివరించారు. మహిషాసురుడి సంహారం కోసం జగన్మాత ఒక్కో రోజు ఒక్కో అవతారంలో యుద్ధం చేసిందని, ఆశ్వయుజ శుద్ధనవమి రోజున మహిసాసురిని సంహకరించిందని చెబుతారన్నారు. అందుకే శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కో రూపంలో అలంకరించిన పూజలు చేస్తారని అలాగే ప్రత్యేక నేవైద్యాలు సమర్పిస్తారన్నారు. పూజారుల వేదమంత్రాల మధ్య సరస్వతి అలంకారంలో ఉన్న దుర్గామాత అమ్మవారిని మహిళలు ప్రత్యేకంగా పూజలు చేస్తూ సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.నిర్వాహకులు దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## నిజాయితీ చాటుకున్న కరాటే విద్యార్థులు

### రోడ్డు మీద దొరికిన వెండి కాళ్ల పట్టీని పోలీస్ స్టేషన్ లో అప్పగింత మెచ్చుకున్న ఎస్ఐ వెంకటేష్ గౌడ్



**లింగాల, సూర్య న్యూస్:** వెండి వస్తువు ను పోలీస్ స్టేషన్ లో అప్పగించి తమ నిజాయితీని చాటుకున్నారు కరాటే నేర్చికుంటున్న చిన్నారి విధ్యార్థులు. లింగాలలో ముఖేష్ కరాటే అకాడమీలో కరాటే శిక్షణ పొందుతున్న దిలీప్, కార్తీక్, కార్తికేయ లు రోజు మాదిరిగానే సోమవారం ఉదయం కరాటే తరగతులకు వెళుతున్నప్పుడు గ్రంథాలయం దాటిన తర్వాత పోస్ట్ ఆఫీస్ సమీపంలో ఒక వెండి కాళ్ళ పట్టీ దొరికింది. తమకు దొరికిన అట్టి కాళ్లపట్టిని పోలీస్ స్టేషన్కు వచ్చి ఎస్సై వెంకటేష్ గౌడ్ కు అప్పగించి శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ చిన్నతనంలోనే చక్కని క్రమశిక్షణ అలవర్చుకుంటూ నీతి, నిజాయితీ, నైతిక విలువలను కలిగి ఉండడం స్ఫూర్తిదాయకమని కరాటే విద్యార్థులను మెచ్చుకున్నారు. ఆత్మస్థైర్యం కోసం చిన్నతనంలోనే కరాటే విద్యను నేర్పిస్తూ సత్ప్రవర్తనతో మెలిగే విధంగా తీర్చిదిద్దుతున్న చిన్నారుల కుటుంబ సభ్యులకు, గురువులకు, కరాటే మాస్టర్ ముకేష్ కు అభినందించారు. కాళ్లపట్టిని పోగొట్టుకున్న బాధితులు తగిన ఆధారాలతో రెండవ కాళ్లపట్టిని తీసుకొని పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సూచించారు.

## బిజ్వార్ గోశాలలో పశువైద్య ఆరోగ్య శిబిరం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అంబాత్రాయ క్షేత్రంలో ఉన్న శబలామాత గోశాలలో పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య ఆరోగ్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి వరుణ్ మాట్లాడుతూ, పశువులలో తరచుగా వచ్చే వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గోవులకు ఏది పడితే అది తినిపించడం వల్ల జీర్ణక్రియ సమస్యలు వచ్చి, మృత్యువుకు దారితీసే ప్రమాదం ఉందని తెలిపారు. గోవులకు ఎండుగడ్డి, పచ్చగడ్డి మాత్రమే అందించడం మంచిదని సూచించారు. శిబిరాన్ని శ్రీ ఆదిత్య పరశ్రీ స్వామీజీ పరిశీలించి, డాక్టర్ సాయి వరుణ్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పశుగణన సహాయకులు శివప్రసాద్, ఆంజనేయులు, కార్యాలయ సబ్ఆర్డినేట్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పాల్గొని పశుసంరక్షణపై అవగాహన పొందారు.

## గ్రామ పాలన అధికారిగా బాధ్యతల స్వీకరణ



**చారకొండ, సూర్య న్యూస్ :** మండలంలోని సిరసనగండ్ల గ్రామానికి నూతన గ్రామ పాలన అధికారి (జీపీవో)గా సోమవారం ఎట్టి రాజు బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన రాజుకు తహసీల్దార్ అద్దంకి సునీత, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేందర్ రెడ్డికి గ్రామస్థులు శుభకాంకక్షలు తెలిపారు.

## శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే విజయుడు



దేవదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ గద్వాల సంస్థాన మనవడు రాజా కృష్ణ రాంభూపాల్ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే విజయుడు. అనంతరం ఆలయ ఈఓ దీప్తి మంత్రి కొండా సురేఖ నుఎమ్మెల్యే విజయుడు ను ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు.స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మంత్రి మరియు ఎమ్మెల్యే విజయుడుని శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు



**గోపాలపేట, సూర్య న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ లో సోమవారం డాక్టర్ కృష్ణకుమారి ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య కార్యకర్తలు సూపర్వైజర్లు ఫార్మసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ స్టాఫ్ నర్స్ ఆశా కార్యకర్తలు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

## కృష్ణా,భీమ నదులకు పోటెత్తిన భారీ వరద

### - మక్తల్ జనసేన పార్టీ ఇంచార్జీ డా" మణికంఠ గౌడ్



**కృష్ణ సూర్య న్యూస్ :** గత ముడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కారణంగా ఎగువ కర్ణాటక , మహారాష్ట్రాలో నుంచి దిగువ కృష్ణ,భీమ నదులకు వరద భారీగా పోటెత్తింది.దింతో మండలంలోని కృష్ణ,భీమ నదుల తీరా ప్రాంతాల్లో వందల ఎకరాల పంట పొలాలు నీట మునిగడంతో రైతన్నలు కన్నీరుమున్నీరయ్యారు. మండలంలోని గుడేబల్లూర్ గ్రామ శివారులోని వాసు నగర్ ప్రాంతం పూర్తిగా జలమయం కావడంతో సోమవారం మక్తల్ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ డాక్టర్ మణికంఠ గౌడ్ నీట మునిగిన ఇండ్లు,పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నదుల ద్వారా లక్షల క్యూసెక్కుల నీటితో ఉధృతంగా పొంగిపొర్లుతుండటంతో నది తీరా పరివాహక ప్రాంతాల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పుట్టిల ద్వారా ప్రయాణం చేయవద్దని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దన్నారు. ముఖ్యంగా ఈ నది తీరాన వాసునగర్ ప్రాంత ప్రజలను కాలిచేయించి సురక్షితమైన ప్రాంతానికి తరలించాలన్నారు. యువత, యువకులు సరదా కోసం ప్రవహించే వరద సమీపంలో సెల్ఫీలు, వీడియోలు, రిల్స్ అంటూ వెళ్ళవద్దని ఆయన హెచ్చరించారు. ఈ వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే సహాయంగా పంట నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా కృష్ణ ,భీమ నదుల పరివాహక ప్రాంతాలైన ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైతే ఇతర ప్రాంతాలకు తరలించాలన్నారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే మండల అధికారులను సంప్రదించాలన్నారు. జనసేన నాయకులు గౌరీ బాల్రెడ్డి ,భీమేష్ ,ఉమేష్, మల్లేష్, భాస్కర్, ఖలీల్, బన్నయ్య,శివ తదితరులు పాల్గొన్నారు.

## మూడు విడతలో పంచాయతీ ఎన్నికలు



**మల్దకల్ సూర్య న్యూస్:** రాష్ట్రంలో స్థానికల సంస్థల ఎన్నికల నగరా మోగింది. ఈ మేరకు గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ ను (ఎస్. ఈ. సి ( రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. సోమవారం మల్దకల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ స్టేషన్ పోలింగ్ మెటీరియల్ ను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఎంపిటిసి, జడ్పిటిసి తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు గా ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఐదు దశల్లో జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలో మహిళలు ఓటర్లు 22212, పురుషుల ఓటర్లు 21349, మొత్తం ఓటర్లు 43561 ఉన్నారని ఆయన తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసి, పంచాయతీ ఎన్నికల తేదీలు: ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలకు సంబంధించి అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్ ఉంటుందన్నారు. అక్టోబర్ 23న తొలి విడత, 27వ తేదీన మలివిడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించారు. గ్రామ పంచాయతీలకు సంబంధించి తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత పోలింగ్ నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8వ తేదీన నిర్వహిస్తామన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం అదే రోజు ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడుతామని వివరించారు. నవంబర్ 11వ తేదీన ఎంపీటీసీ, జెడ్పిటిసి ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని వివరించారు. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాతే ఎంపిటిసి, జడ్పిటిసి ఫలితాలు వెల్లడిస్తామన్నారు.

## నానో యూరియా పై రైతులకు అవగాహన

### - సింగిల్ విండో అధ్యక్షుడు ఎస్ తిమ్మారెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో సోమవారం నానో యూరియా పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు సింగల్ విండో అధ్యక్షుడు శేషంపల్లి తిమ్మారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధి పథంలో నడవాలంటే రైతులు ఎల్ టి, క్రాప్ లోన్లు రెగ్యులర్గా కట్టి ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని ఆయన సూచించారు.సహకార సంఘంప్రతి సంవత్సరం వరి,కందులు మొక్కజొన్న,తదితర పంటలు కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులందరూ సకాలంలో అందుబాటులో ఉన్న కేంద్రాలకు తీసుకొచ్చి అమ్మకాలు చేసుకోవాలన్నారు. రైతులకు సబ్సిడీపై యూరియా,జిలుగా,విత్తనాలు ఇవ్వడంతోపాటు రైతులకు వ్యవసాయ పనిముట్లు కూడా అందజేయడం జరుగుతుంది. ఇప్పుడిప్పుడే సంఘం లాభాల బాటలో నడుస్తుందని ప్రస్తుతం సంఘము అభివృద్ధికి రైతులందరూ సహకారం తోడ్పాటు అందించాలన్నారు. నానో యూరియా రైతులకు యాసంగి సీజన్లో కూడా అందజేస్తామని ఎవరు కూడా ఎలాంటి అపోహాలు గురి కావద్దని తమకు కావలసిన ఎరువులు మాత్రమే తీసుకొని వాడుకోవాలన్నారు.నానో యూరియా వాడడం వల్ల పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని రైతులు దృష్టి సారించి వాడాలన్నారు. కొంతమంది రైతులు యూరియా తీసుకొని ఇంటి దగ్గర స్టాక్ పెట్టుకొని ఉంచుతున్నారని ఆయన తెలిపారు.10 కోట్లు రూపాయలు 15 మందికిరైతులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ఏవో రాజశేఖర్,సింగల్ విండో సీఈవో కిరణ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని 42 గ్రామ పంచాయతీల సర్పంచుల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని గురుకుంట, హన్మసానిపల్లి, ఇప్పటూర్, కాకర్లపహాడ్, కామారం, సిద్దోటం, యన్మన్ గండ్లలకు (బీసీజనరల్)గా, చౌడూర్, దేపల్లి, హజిలాపూర్, కారుకొండ, లోకిరేవు, పోమాల(బీసీమహిళ)గా, కాకర్జాల, కొండాపూర్, కూచూర్, మల్లారెడ్డిపల్లి, పల్లెగడ్డ, తిమ్మాయపల్లి(సాధారణ జనరల్)గా, చెన్నరెడ్డిపల్లి, జంగమయ్యపల్లి, నవాబుపేట, రేకులచౌడపూర్, తీగలపల్లి, (సాధారణమహిళ)గా, కాకర్జాలతాండ,కిషన్ గూడా, కొల్లూర్, మెట్టుగడ్డతాండ, ఊరంచుతాండ(ఎస్టీ జనరల్)గా, బట్టోనిపల్లితండా, కోళ్లగుట్టతండా, పుటోనిపల్లితండా, రాంసింగ్ తాండా, వెంకటేశ్వరతండా(ఎస్టీమహిళ)గా, కారూర్, కేశవరావుపల్లి, లింగంపల్లి, రుద్రారం(ఎస్సీ జనరల్)గా, ధర్పల్లి, దయాపంతులపల్లి, దొడ్డిపల్లి(ఎస్సీ మహిళ)గా రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు ఆయన తెలిపారు.

## డ్రగ్స్ రహిత నిర్మూలన సమాజం కోసం బైక్ యాత్ర



**చారకొండ, సూర్య న్యూస్ :** సమాజంలో గంజాయి, డ్రగ్స్ రహిత నిర్మూలన సమాజం కోసం రాష్ట్ర వ్యాప్త జన చైతన్య బైక్ యాత్ర చేపట్టినట్లు సూర్యపేట జిల్లా కేం దానికి చెందిన ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ తెలిపారు. ఆయన చైపట్టిన బైక్ యాత్ర సోమవారం చారకొండకు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మత్తు రహిత నిర్మూలన సమాజం కోసం ఈనెల 21 న సూర్యపేట జిల్లా కేంద్రం నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, మాదాక ద్రవ్యాలను ప్రభుత్వం నిర్మూలించాలని అన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడితే కుటుంబాలు రోడ్డున పడుతాయని అన్నారు. డ్రగ్స్, గంజాయికి వ్యతి రేకంగా ఈనెల 21 నుంచి వివిధ జిల్లాలను పర్యటించి దాదాపుగా 1400ల కిలోమీటర్లు ప్రయణించి గంజాయి, డ్రగ్స్ మహమ్మరి నుంచి బయట పడాలని ప్రజలను చైతన్య వంతం చేయడం జరిగిందని అన్నారు. యువత ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకరావాలని అన్నారు. తెలం గాణాలోని అన్ని జిల్లాలో పర్యటించి డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పిస్తానని చెప్పారు. చారకొండ మండల కేంద్రం నుంచి రంగారెడ్డి జిల్లా మాడులవైపు తన బైక్ యాత్ర కొనసాగించాడు.

## ఎస్జీఎఫ్ పోటీలో జిల్లాకు రెండవస్థానం



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** జనగాంలో ఈ నెల 25 నుండి 27 వరకు జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 ఫుట్బాల్ పోటీలలో ద్వితీయ స్థానం సంపాదించిన మహబూబ్ నగర్ బాలుర జట్టును సోమవారం డి ఐ ఈ ఓ కౌసర్ జాన్ ,ది వై ర్స్ ఓ శ్రీనివాస్ ,ర్స్ జి ఎఫ్ అండర్ 19 ఇన్చార్జి సెక్రటరీ డాక్టర్ ఆర్ శారద భాయ్,పెట టీ ఎస్ అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్ మరియు సీనియర్ వ్యామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు వేణుగోపాల్ తదితరులు క్రీడాకారులను అభినందించారు.

## ఉప్పునుంతల మండల స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు

**ఉప్పునుంతల, సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. మండలంలోని జడ్పీటీసీ, ఎంపీపీతో పాటు ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లను జిల్లా అధికారులు విడుదల చేశారు. జడ్పీటీసీ (ఎస్సీ మహిళ), ఎంపీపీ (ఎస్సీ జనరల్)గా ఖరారయ్యాయి. 10 ఎంపీటీసీ స్థానాల్లో జప్తి సదగోడు (ఎస్సీ మహిళ), మామిళ్లపల్లి (జనరల్), మర్రిపల్లి (బీసీ జనరల్), ఉప్పునుంతల-1 (ఎస్సీ జనరల్), ఉప్పునుంతల-2 (జనరల్ మహిళ), కంసాన్పల్లి (బీసీ జనరల్), తాడూరు (జనరల్), వెల్టూరు (బీసీ మహిళ), పెనుమెల్లి (బీసీ మహిళ), పిరట్వాన్ పల్లి (ఎస్టీ జనరల్) రిజర్వేషన్ కేటాయింపులు జరిగాయి. 27 సర్పంచ్ స్థానాల్లో అయ్యవారిపల్లి (జనరల్), దాసర్లపల్లి (జనరల్), దేవదారు కుంట (జనరల్ మహిళ), ఇరటోని పల్లి (ఎస్టీ మహిళ), గువ్వలోనిపల్లి (బీసీ మహిళ), కంసాన్పల్లి (బీసీ మహిళ), కొరటికల్లు (ఎస్సీ మహిళ), లత్తిపూర్ (ఎస్టీ జనరల్), లక్ష్మాపూర్ (ఎస్సీ మహిళ), మామిళ్లపల్లి (బీసీ జనరల్), మర్రిపల్లి (బీసీ జనరల్), ముల్గర (బీసీ మహిళ), పెద్దాపూర్ (బీసీ జనరల్), పెనిమెల్లి (జనరల్ మహిళ), పిరట్వాన్ పల్లి (బీసీ మహిళ), పూర్వ తండా (జనరల్), రాయిచేడు (జనరల్ మహిళ), తాడూరు (ఎస్సీ జనరల్), తిప్పాపూర్ (జనరల్), తిరుమలాపూర్ (ఎస్సీ జనరల్), ఉప్పర్‌పల్లి (బీసీ మహిళ), ఉప్పునుంతల (ఎస్సీ జనరల్), వెల్టూరు (బీసీ జనరల్), జప్తి సదగోడు (ఎస్సీ మహిళ), సిబి తండా (ఎస్టీ మహిళ), కంసాన్పల్లి తండా (ఎస్టీ జనరల్), సూర్య తండా (ఎస్టీ జనరల్)గా రిజర్వేషన్లు ఖరారయ్యాయి.

## ఉమామహేశ్వర దేవస్థానం లో కొండ పైన కొండ చరియలు విగిగిన ప్రాంతాన్ని పరిశీలించిన చైర్మన్.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** రెండు, మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో కొండ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడంతో స్థానిక శాసనసభ్యులు డా.,, వంశీకృష్ణ ఎమ్మెల్యేకి సమాచారం అందించిన చైర్మెన్ బీరం మాధవరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఎమ్మెల్యే శ్రీశైలం ఉత్తర ద్వారంగా ఉన్న శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ఉన్నందున, ,శ్రీ ఉమామహేశ్వర క్షేత్రాన్ని సందర్శించి అధికారులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారని, కొండ ప్రాంతంలో భక్తులకు యాత్రికులకు ఇబ్బందులు లేకుండా దైవదర్శనానికి వచ్చేలా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బతుకమ్మ సంబరాలు



**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం లో సోమవారం ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే బతుకమ్మ సంబరాలు సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని డాక్టర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అనిల్ కుమార్, సి హెచ్ ఓ సుదర్శన్, ఫార్మసీ ఆఫీసర్ దిలీప్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ నారాయణ, ఎం ఎల్ హెచ్ పి శ్రీనివాస్, సురేష్, రఘు, రాజేష్, శిరీష, కళావతి. వనజ,వెంకట లక్ష్మి, సుభద్ర, సాయి లీలా, సుజాత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## షి టీమ్ ఆధ్వర్యంలో ప్రజలు సైబర్ నేరాల నుండి, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మరికల్ సూర్య న్యూస్:** గ్రామాలలో జన సన్నిహితమైన ప్రాంతాలలో ప్రజలకు సైబర్ నేరాలు బస్సులలో ప్రయాణించేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సీసీ కెమెరాల ఉపయోగం రోడ్డు భద్రత నియమాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు చెన్నయ్య మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని తక్కువడ్డికి లోన్ ఇస్తామని గిఫ్ట్ ప్యాక్ లు వచ్చయి తక్కువ రేట్ కి వాహనాలు దొరుకుతాయని అని ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదు అని మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే బస్సులలో ప్రయాణం చేసేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, లగేజ్ బ్యాగులు విలువైన వస్తువులు, డబ్బులు, కిటికీల దగ్గరకు కూర్చున్నప్పుడు బంగారు గొలుసులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు జ్యోతి, కవిత, ప్రజలు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ శివాలయంలో సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు అమ్మవారు సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహా గౌడ్ దంపతులు పాల్గొని శివునికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నర్సింహా గౌడ్ దంపతులను సన్మానించారు. మహిళలు అమ్మవారికి వడిబియ్యం పోశారు, బతుకమ్మలు ఆడారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షులు వనం పర్వతాలు, పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, మహిళ సంఘం అధ్యక్షురాలు శకుంతల, ధనరాజ్, రాములు, వేణు, నారాయణ, నర్సింహ, గీత, హైమావతి, కల్యాణి ప్రశాంతి, రాజేశ్వరి లు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులను ఆదరించండి...



**మక్తల్,సూర్య న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.సోమవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపికపై చర్చించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బహుజనుల వ్యతిరేక పార్టీలని,ఆ పార్టీల ఉచ్చులో పడవద్దని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.దొరల పార్టీలలో బహుజనులు గెలిచినా ఆదిపత్యం మాత్రం దొరలే ఉంటుందన్నారు.మూడు పార్టీలు బహుజన ప్రజలను మోసం చేస్తూ,కేవలం ఓట్ల కోసం తప్పుడు హామీలు ఇచ్చి బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలను అధికారానికి దూరం చేస్తున్నాయన్నారు.బహుజన ఆత్మ గౌరవం,అధికారం కేవలం బీఎస్పీ తోనే సాధ్యమని,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ జుట్ల నరేందర్,జిల్లా కార్యదర్శి బండారి చంద్ర శేఖర్,జిల్లా ఇంచార్జ్,గువ్వల తిరుపతి,సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్,మక్తల్ అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య, ఉపాధ్యక్షులు పరుశురాం,కోశాధికారి మల్లికార్జున్,కార్యదర్శి బస్వరాజ్, ప్రధాన కార్యదర్శి మల్ రెడ్డి,బీఎస్పీ నాయకులు గౌతం,పరుశురాం, సంజీవ్,పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్,రవి,మారెప్ప,అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బిజ్వార్ పాఠశాలలో రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న టాయిలెట్స్ నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాలేదని హైస్కూల్ విద్యా కమిటీ మాజీ విద్యావేత్త మహేష్ గౌడ్ సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. రూ.35 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులను గుత్తేదారులు వదిలేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. రెండు నెలల క్రితం మంత్రి వాకిటి శ్రీహరి గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా టాయిలెట్స్ పనులను పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని గుత్తేదారులకు నిధులు విడుదల చేసి, విద్యార్థుల ఇబ్బందులు తొలగేలా టాయిలెట్స్ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని మహేష్ గౌడ్ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## హమాలీ కార్మికులకు వస్త్రాలు అందజేసిన మాజీ ఎంపీపీ భాగ్యమ్మ...



**బాలానగర్ సూర్య న్యూస్ :** దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని బాలానగర్ మండల కేంద్రంలో ఉన్న హమాలీ కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేయడం జరిగిందని బాలానగర్ మండల మాజీ ఎంపీపి భాగ్యమ్మ తెలిపారు. సోమవారం ఈ మేరకు నూతన వస్త్రాలు అందజేసి వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రశాంత వాతావరణం లో మనమందరం కలిసి ఇలాంటి పండుగలను చేసుకోవాలని, గ్రామస్తులందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. తమకు నూతన వస్త్రాలను అందజేసినందుకు హమాలీ కార్మికులు మాజీ ఎంపీపీ భాగ్యమ్మ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవారి దీవెనలు అందరికీ ఉండాలి 30 వేల విరాళం ఇచ్చిన రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** శ్రీదేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా నారాయణపేట పట్టణంలోని అశోక్‌నగర్ లో నెలకొల్పిన అమ్మవారి మండపంలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదా నంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సంద ర్భంగా మండప నిర్వాహ కులు మాట్లాడుతూ అశోక్ నగర్ లో మహిళలు గత కొన్నేళ్లుగా శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నా రని, ఈ సంవత్సరం అమ్మవా రి విగ్రహాన్ని ఇప్పించాలని, మండపం వద్ద జరిగే అన్నదా నానికి సహకరించాలని కోరుతూ పలువురు మహిళ లు రాజ్ కుమార్ రెడ్డిని కలిసి కోరడం జరిగింది. కోరిన వెంటనే అమ్మవారి విగ్రహంతో పాటు అన్నదానానికి రూ.30 వేలను అందజేశారని గుర్తు చేశారు. అమ్మవారి విగ్రహాన్ని ఇప్పించడంతో పాటు అన్నదా నానికి సహకరించిన రాజ్ కుమార్ రెడ్డికి, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అడి గిన వెంటనే కాదనకుండా ముందుకు వచ్చి సహాయం చేసిన రాజ్ కుమార్ రెడ్డి సల్లంగ ఉండాలని మహిళలు దీవెనలు ఇచ్చారు. అనంత రం ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అమ్మవారి పూజా కార్యక్రమాలకు హాజరయ్యా మని తెలిపారు. అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొ ని భక్తులకు అన్నదానం చేయ డం సంతోషంగా ఉందని అన్నారు. అంతకుముందు మండప నిర్వాహకులు ఫౌండే షన్ సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వా హకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన రెడ్డి, హన్మంతు ముదిరాజ్, ఎం.సంతోష్, శివరాజ్, వై.సం తోష్, నర్సింహనాయుడు, అశోక్ బసుదే, మహిళలు పాల్గొన్నారు.

## పవిత్రమైన పండగల వేళ ఎలక్షన్ ట్రైనింగ్ క్యాంపులు తగదు విహెచ్ పి ప్రచార ప్రముఖ్ పి.బాలస్వామి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయ, ఉద్యోగులందరినీ ట్రైనింగ్ క్యాంపులకు రావాలని ఆగమేఘాలపై ఆదేశాలు జారీ చేయడం సరైన నిర్ణయం కాదని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 29వ తేదీన మూల నక్షత్రం, అమ్మవారికి పవిత్రమైనటువంటి శుభదినం కావడం ,అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగ అయిన బతుకమ్మ సంబరాలు జరుగుతున్న శుభ సందర్భంగా వాటన్నిటిని రద్దు చేసుకొని ట్రైనింగుకు రావాలని ఆదేశాలు జారీ చేయడం తగదని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఎలక్షన్ కమిషన్ తీరును తప్పుపట్టారు. ఇది హిందూ వ్యతిరేక చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఎలక్షన్లు నిర్వహించుకోవాల్సిందేనని, అయితే పండగ తర్వాత వారికి ట్రైనింగ్ ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఉద్యోగులు, మహిళలు అందరు కూడా సెలవుల రీత్యా వారి వారి స్వగ్రామాలకు వెళ్లారని అన్నారు. బంధుమిత్రులతో కుటుంబమంతా సంతోషంగా పండగలు చేసుకునే మూడ్ (ఆలోచన)లో ఉన్నారని చెప్పారు. అయితే ఇప్పటికిప్పుడు పండుగలు, బతుకమ్మ సంబరాలు వాయిదా వేసుకుని ట్రైనింగ్ కు రావాలని ఎలక్షన్ కమిషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం ఏమాత్రం సరికాదని బాలస్వామి విమర్శించారు. వెంటనే ట్రైనింగ్ క్యాంపును మరో రోజుకు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగ బతుకమ్మ పర్వదినాన అత్యంత ఉల్లాసంగా, భక్తిశ్రద్ధలతో బతుకమ్మలు ఆడుతూ గౌరమ్మను పూజించే శుభదినము అని గుర్తు చేశారు. ఇలాంటి సందర్భంలో పండగ పవిత్రతను దెబ్బతీసే కుట్ర చేయడం సరికాదని పేర్కొన్నారు.

## వాసవి మాత ఆలయంలో అమ్మవారికి ఒడిబియ్యం



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 20వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఉదయం గణపతి పూజ,కళశ పూజ, అభిషేకం,అర్చన తదుపరి మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. సాయంత్రం బతుకమ్మ,సామూహిక కుంకుమార్చన, కన్నె పిల్లలకు సుహాసిని పాదపూజ, తరువాత పల్లకి సేవ రథోత్సవం నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, అధ్యక్షులు కట్టా సురేష్, మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు కొత్త మీరాబాయి,మహిళా సంఘం అధ్యక్షులు మనసాని సరళ, మహిళలు, పురుషులు, యువకులు,చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేటమండలంలోని అప్పక్ పల్లి, అమ్మిరెడ్డి పల్లి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం పరిశీలించారు. అప్పక్ పల్లి గ్రామంలో ఓ ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచిన ఆ ఇంటి లబ్ధిదారురాలిని అభినందించారు. అప్పక్ పల్లి గ్రామానికి మొత్తం 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 16 ఇండ్ల నిర్మాణాలు రూఫ్ లెవల్, స్లాబ్, లెంటల్ లెవల్ లో కొనసాగుతున్నాయని హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. మిగతా 34 మంది లబ్ధిదారులు ఇంకా ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించలేదని, వారు కూడా ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించేలా వారికి ప్రోత్సాహం అందిస్తున్నట్లు పీడీ తెలిపారు. అలాగే అమ్మిరెడ్డి పల్లి గ్రామానికి మంజూరైన 15 ఇండ్ల నిర్మాణాలు కూడా వివిధ దశల్లో బేస్ మెంట్ లెవల్ లో కొనసాగుతున్నాయని ఆయన కలెక్టర్ కు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో నారాయణపేట మండలం పురోగతి లో ఉండటంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుదర్శన్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బాచారం గ్రామ రహదారి దయనీయ స్థితి. విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండలంలో కొత్తగా గ్రామపంచాయతీగా గుర్తింపు పొందిన బాచారం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి భారీ వర్షాల ధాటికి పూర్తిగా గుంతల మయమైంది. రహదారి మొత్తం బురదమయమై వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు తరచూ పాడైపోవడం, నడుచుకుంటూ వెళ్లేవారు జారి పడటం, చిన్నారులు పాఠశాలకు వెళ్లే దారిలో బురదలో చిక్కుకుపోవడం లాంటి సమస్యలు ప్రతిరోజూ ఎదురవుతున్నాయి. తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ పిల్లలు పాఠశాలకు వెళ్లే పరిస్థితి లేదు, ఈ రహదారిలో ప్రయాణించడం ఒక శిక్షలా మారింది అని వాపోయారు. వర్షం పడకపోయినా కూడా రహదారి ఎండకపోవడంతో రోజూ ఇలాగే బురదలో నడవాల్సి వస్తుందని తెలిపారు. గ్రామస్థులు మాట్లాడుతూ ఇంత చిన్న సమస్యను అధికారులు పరిష్కరించలేకపోతే గ్రామ అభివృద్ధి ఎలాగుంటుంది కొత్తగా పంచాయతీ ఏర్పడిన మా గ్రామం అభివృద్ధి చెందుతుందనుకున్నాం. కానీ ఒక రోడ్డు కూడా సరిచేయలేకపోతే అది ప్రజల పట్ల నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి రహదారిని శాశ్వతంగా మేలు చేయాలని, విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీలు సైతం భద్రంగా ప్రయాణించేలా చూడాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ముఖ్యంగా మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మద్దూరు లో బతుకమ్మ సంబరాలు



**మద్దూరు సూర్య న్యూస్ :** మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో సోమవారము మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఏసిఎస్ చైర్మన్ నర్సింలు హాజరై మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ అని కొనియడారు. ప్రకృతి పరంగా వికసించిన వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మ పండుగను దేశంలో ఎక్కడ లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే జరుపుకోవడం మన అదృష్టమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం బతుకమ్మ సంబరాల అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ప్రత్యేకంగా సూచించినట్టు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య ఏపిఎం కృష్ణవేణి, అధ్యక్షురాలు పద్మా బాయ్, కార్యదర్శి భాగ్యమా, కోశాధికారి శశికళ, సీసీలు సందప్ప, వెంకటయ్య, మాణిక్యప్ప, వివోఏలు మండల సమాఖ్య సిబ్బంది, మహిళలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం, తదితరులు పాల్గొనడం జరిగింది.

# బి.ఆర్.ఎస్ పార్టీ మునిగిపోయే పడవ

**- అసలైన నల్లమల పులిబిడ్డ రేవంత్ రెడ్డి అని బిఆర్ఎస్ పార్టీ నే ఒప్పుకుంది. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**




**అచ్చంపేట సూర్య న్యూస్ :** బి ఆర్ ఎస్ పార్టీ మునిగిపోయే పడవ అని అసలైన నల్లమల్ల పులిబిడ్డ రేవంత్ రెడ్డి అని డి ఆర్ ఎస్ పార్టీని ఒప్పుకుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిన్న ఆదివారం బహిరంగ కేటీఆర్ మాట్లాడిన మాటలకు సమాధానంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ సిరిసిల్లలో కేకే మహేందర్ రెడ్డిని అన్యాయం మోసం దగా చేసిన కేటీఆర్ నువ్వు కాదా అని ప్రశ్నించారు. అసలైన గుంట నక్కలు కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావని, గత పది సంవత్సరాలలో ఏ ఒక్క హామీ కూడా అమలు చేయక తెలంగాణ ప్రజలు మోసం చేసిన ఘనత మీదేనని, ఆల్మట్టి డ్యాం ఎత్తు%ఎ% విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, మీరు గత పది సంవత్సరాల లో ఇచ్చిన హామీలు అమలు చేయలేని బాకీ కార్డును మేం ప్రజల్లోకి తీసుకెళ్తాం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు 84 టీఎంసీల నీళ్లు ఇచ్చిన ఘనత మీ తండ్రి కెసిఆర్ దేనని, నియోజకవర్గ లో టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయింది. రేపడం ఎవరు వల్ల తరం కాదని అన్నారు. మీయొక్క నియంత పాలన అసమర్థత పాలన వలన అచ్చంపేట నియోజకవర్గం 10 సంవత్సరాల వెనక్కి వెళ్ళింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక మరోసారి తప్పుదో పట్టించడానికి ప్రయత్నం చేస్తున్న టిఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్ అనే హెచ్చరించారు. రాష్ట్రంలో అచ్చంపేట నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ లేపడం ఎవరి వల్ల కాదని, దాన్ని ప్రజలు పాతాళానికి తొక్కి పెట్టారు. రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రజలు ప్రజా ప్రభుత్వంలో సుఖ సంతోషాలతో సంక్షేమ పథకాలు అభివృద్ధి ప్రాజెక్టుల ఏర్పాటు వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేనని, నల్లమల్ల ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజలందరి మద్దతు సపోర్టు వారికి ఉన్నప్పుడు అభివృద్ధి మరింతగా చెందడానికి అవకాశం ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, మామిళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ నర్సింహారావు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, ఓబీసీ సెల్ చైర్మన్ గిరివర్ధన్ గౌడ్, నాయకులు కొయ్యల శ్రీనివాసులు,ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్ర పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఆరోగ్య కేంద్రం పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో గల అర్బన్ హెల్త్ సెంటర్ ( పట్టణ ఆరోగ్య కేంద్రం) ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్ లోని అన్ని గదులను పరిశీలించారు. అవసరమైన మందులు అందుబాటు లో ఉన్నాయా ? లేదా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. సెంటర్ కు వచ్చిన పలువురు రోగులతో మాట్లా డి వైద్య సేవలు గురించి ఆరా తీశారు. ఆస్పత్రి పరిసరాలను చూసి పరిశుభ్రంగా ఉంచుకో వాలని, అలాగే ఆస్పత్రి లోని అన్ని గదుల కిటికీలకు జాలి తెర ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హెల్త్ సెంటర్ లో రక్త పరీక్ష చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, హెల్త్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ నరసింహారావు సగరీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి,ఎంపీపీ,ఎంపీటిసి, సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

**- ఖంగు తిన్న గిరిజన నాయకులు**

**లింగాల, సూర్య న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా మండలంలోని 23 గ్రామపంచాయతీ సర్పంచ్ లు, ఆయా గ్రామాల వార్డ్ సభ్యుల రిజర్వేషన్లు అధికారులు సోమవారం ప్రకటించారు. యస్సి జనరల్ (2 జిపిలు) కోమటి కుంట, బాకారం గ్రామ పంచాయతీ లు. యస్సి మహిళ (1జిపి) మక్దుమ్ పూర్. యస్టీ జనరల్ (5 జిపి లు) సూరాపూర్, జీలుగుపల్లి, ధారారం, మల్లెం చెర్వు తండా, శ్రీరంగాపూర్ గ్రామపంచాయతీ లు. యస్టీ మహిళ (5 జిపిలు) చెన్నంపల్లి,కొత్త చెర్వు తాండ, అవుసలికుంట, అప్పయిపల్లి, అప్పాపూర్ పెంట గ్రామపంచాయతీలు. బిసి జనరల్ (4 జిపిలు) క్యాంపు రాయవరం, రాంపూర్, దత్తారం, రాయవరం గ్రామపంచాయతీలు. బిసి మహిళ (4 జిపిలు) కొత్తకుంటపల్లి, వల్లభపూర్, లింగాల, శాయిన్ పేట గ్రామపంచాయతీలు. అదేవిదంగా అన్ రిజర్వ్ కేటగిలో జనరల్ (1జిపి ) పద్మన్న పల్లి గ్రామపంచాయతీ. అన్ రిజర్వ్ మహిళ (1జిపి) అంబటి పల్లి గ్రామపంచాయతీ లకు రిజర్వ్ చేస్తూ కేటాయించారు. ఇంతకుముందే జడ్పిటీసి, ఎంపిటీసి, ఎంపిపి ల రిజర్వేషన్ లను కూడా అధికారులు ఖరారు చేశారు. మండల పరిషత్ అధ్యక్షులు (జనరల్), జడ్పిటీసి (బిసి జనరల్)కు కేటాయించారు. కాగా మండలంలో 10 ఎంపిటీసి లకు గాను కోమటికుంట ( ఎస్సీ జనరల్ ),సూరాపూర్, రాయవరం ( ఎస్టీ జనరల్ ),అప్పాయిపల్లి (ఎస్టీ మహిళ),అంబటి పల్లి-2, లింగాల -1(బిసి జనరల్ ), వల్లభాపూర్, ధారారం (బిసి మహిళ), లింగాల-2(అన్ రిజర్వడ్ జనరల్ ),అంబటి పల్లి-1(అన్ రిజర్వడ్ మహిళ) లకు కేటాయించారు. రిజర్వేషన్ ప్రకటించడంతో గ్రామాలలో ఎన్నికల కొలహలం నెలకొనగా రిజర్వేషన్ పై చర్చలు ఉపందుకుంది. ఎంపీపీ (జనరల్) జడ్పిటిసి (బిసి జనరల్) పదవులపై గంపెడంత ఆశలు పెట్టుకున్న గిరిజన నాయకులు ప్రభుత్వం ఆయా పదవులను ఇతరుల వర్గాలకు కేటాయించడంతో కంగుతిన్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆయా గ్రామాలలో అభ్యర్థులెవ్వరనేది అప్పుడే చర్చలు కొనసాగుతూ రాజకీయ వేడి నెలకొంది.

## ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని భక్తిని పెంపొందించాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సరాఫ్ బజార్ లో ప్రతిష్టించిన దుర్గా మాతకు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ ఉత్సవ సమితి,వి ఎచ్ పి,భజరంగ్ దళ్ ,బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి అని అందరికీ సుఖ సంతోషాలు ప్రసాదించాలని కోరారు. కాగా ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు భక్తిని పెంపొందించాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు భీంచందర్ గౌడ్,కార్యదర్శి మిర్చి వెంకటయ్య,మాజీ కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజి,బిజెపి పట్టణ అద్యక్షుడు పోషల్ వినోద్ కుమార్, వి ఎచ్ పి నాయకులు ప్రవీణ్,భజరంగ్ దళ్ నాయకులు శ్రావణ్, సూర్యాకాంత్,చందు,సందీప్, మణి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757